జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 22, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

## తాండూరులో మహిళా
# దారుణ హత్య



తాండూరు సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఓ మహిళా దారుణ హత్యకు గురైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ులు పట్టణ పోలీసులు తెలిపిన వివరల ప్రకారం తాండూరు పట్టణం వాల్మీకీనగర్ ప్రాంతా నికి చెందిన పిచ్చకుంట్ల పద్మమ్మ (50) మహిళాను స్వంత బంధువే ఆమె పాలిట యము డయ్యాడు స్థానికంగా పందుల పెంపకంతో జీవనో పాధి పొందు తూ జీవనం సాగిస్తున్నారు.

7లో..

## కంపు కొడుతున్న శుభోదయ కాలనీ
# రోడ్ నెంబర్ - 1

### ముక్కు మూసుకొని రాకపోకలు కొనసాగిస్తున్న కాలనీవాసులు

హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని మదర్ డైరీ సమీపంలో గల శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 లో డ్రైనేజీ పొంగిపొర్లి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ తీవ్రదుర్గంధం వెదజల్లుతోంది. ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే కాలనీవాసులు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకొని వెళుతున్నారు. బతుకమ్మ పండుగ వేళ మహిళలు కష్టపడి ఇంటి ముందు కల్లాపి చల్లుకొని అందంగా ముగ్గులు వేసుకుంటే డ్రైనేజీ నుండి వచ్చే మురుగునీరు ముగ్గుల పై నుండి పారుతూ వెళ్లడంతో పండగ వేళ తమ కష్టం మొత్తం వృధా అవుతుందంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మహిళలు కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి)





# ప్రభుత్వ భూముల కూల్చివేతలపై మండిపడ్డ

### - కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

3లో..

## భారతదేశంలో నిశ్శబ్ద
# గుండె సంక్షోభం:

3లో..

### యువకులు కూడా అకస్మాత్తుగా కుప్పకూలుతున్నారు



## వాడవాడలా ఘనంగా
# ఎంగిలిపూల బతుకమ్మ

ఎల్బీనగర్, ప్రజా జ్యోతి

ప్రతినిధి తెలంగాణ సంస్కృతి,సాంప్రదా యాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వాడవాడలా ఆ దివారం ఎంగిలిపూల బతుకమ్మతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. వెుదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో తొమ్మిది రోజుల పండుగకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మహిళలు కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయ దుస్తులతో తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఆలయాలు, ప్రధాన కూడళ్ల సమీపంలో ఒకచోట బతుకమ్మలను ఏర్పాటు చేసి చుట్టూ తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం సమీప చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు



వివరాలు 6లో..

## నిబంధనలు పాటించని శ్రీ చైతన్య కళాశాలపై

# చర్యలు తీసుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు చరణ్ గౌడ్**

**సెలవు దినం కూడా మణికొండలో శ్రీ చైతన్య కళాశాల క్లాసులు**

**ఆదివారం కళాశాలకు రాకుంటే మార్కులు తగ్గిస్తామని యాజమాన్యం ఈ విద్యార్థులకు బెదిరింపులు**

**మణికొండలోని శ్రీ చైతన్య కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** నిబంధనలు పాటించని శ్రీ చైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మణికొండలోని శ్రీ చైతన్య ప్రైవేట్ కళాశాల ఆదివారం కూడా క్లాసులు నిర్వహిస్తున్నారన్న పక్క సమాచారంతో ఎస్ఎఫ్ఐ నాయకులు కళాశాల వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులు ఇబ్బందుల గురిచేస్తున్న కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సెలవు దినములో కూడా కళాశాల నిర్వహిస్తూ విద్యార్థులు రాకుంటే వారికి మార్కులు తగ్గిస్తామని విద్యార్థులను యాజమాన్యం బెదిరిస్తుందన్నారు. విద్యార్థులలో ఒత్తిడికి గురై మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థులు తమకు ఫోన్ చేసి బాధపడుతున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శివసాయి నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి - కాలనీ అసోసియేషన్ నాయకులు

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందించిన శివసాగర్ నగర్ కాలనీవాసులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివసాయి నగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేసిన శివసాయి నగర్ కాలనీ అసోసియేషన్ నాయకులు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మాణం, తాగునీటి పైప్లైన్లు వేసి సమస్య లేకుండా పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరామన్నారు. దీనికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి వెంటనే బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర కు ఫోన్ చేసి కాలనీలో ఇంకా జరగవలసిన అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలు వేసి దిగిన తర్వాత పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇప్పటికే దాదాపు 100 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో బండ్లగూడ కార్పొరేషన్ మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరీష్ గౌడ్, కాలనీ వాసులు బాహుబలి వినయ్, రాజేష్, భరత్, హేమంత్, రాధిక, రేణుక, రజిత తదితరులు పాల్గొన్నారు.

## గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో గల గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మెయిన్ బ్రాంచ్ లో దసరా పండుగను పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పలు వేషధారణలో కనిపించి విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌతమి పాఠశాల చైర్మన్ దొడ్ల అరుణ, కరస్పాండెంట్ దొడ్ల వెంకటయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులతో కలసి సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ప్రకృతిని సైతం దైవంగా భావించి పూజించడం మన సాంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ క్రమంలో అందమైన వివిధ రకాల పువ్వులను పేర్చి బతుకమ్మగా రూపొందించి గౌరీ దేవిగా పూజించడం జరుగుతుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను భావి భారత పౌరులుగా ఎదిగే నేటి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను తమ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటుగా అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తూ వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులను అందజేసిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బాలాజీ ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం వారి కార్యాలయానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు నూతన హెల్త్ (ఆరోగ్య భద్రత) కార్డ్స్ ను ఆయన చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగరవేసి కార్మికులకు వ్యక్తి గత భద్రత, తగిన జాగ్రత్తలు తీసుకుంటు భవనాలు నిర్మించాలని సూచనలు చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ భవాని శ్రమ శక్తి భవన నిర్మాణం అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డినీ, ఇతర నాయకులను శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక అధ్యక్షుడు బాలాజీ, వ్యవస్థాపక అధ్యక్షుడు నాగప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీను, డాకురి అక్కిరెడ్డి, మల్లేష్, గడ్డం సునీల్, నరసింహ, బుల్లెట్ రాజు, ఆగం రెడ్డి, చంద్రయ్య, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన ఐమాక్స్ లైట్ ఏర్పాట్లు

### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పివిఆర్ కాలనీలో నూతన ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయించడం జరిగింది అట్టిలైట్లను ఈ రోజు కాలనీవాసులో విజ్ఞప్తి మేరకు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేటర్ ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరేష్ యాదవ్, ఉపాధ్యక్షులు సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ట్రెజరర్ రవికుమార్, కార్యవర్గ సభ్యులు రాకేష్, బాల చంద్రారెడ్డి, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, సురేష్, శ్రీనివాసరావు, రమణ మరియు పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ పీస్ అవార్డు-25 ప్రధానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** విద్యార్థి దశ నుండి విద్యార్థులు యువకులు, శాంతి మార్గంలో నడిచి దేశ సమైక్యత అభివృద్ధికి పాటు పడాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి అన్నారు. అంతర్జాతీయ శాంతి దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, గ్రంథాలయ మాజీ చైర్మన్ రంగారెడ్డి జిల్లా కప్పాటి పాండురంగారెడ్డి లతో కలసి ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ గాంధీ పయనించిన శాంతి, అహింసా, సద్భావన వంటి అంశాలను అనుసరిస్తే సమాజం అన్ని రంగాలు పురోగమనమ్ దిశగా వెళుతుందన్నారు. టీసీసీ కోఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, ఢిల్లీ శివకుమార్, అందుగుల సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాకేష్ గౌడ్, కందుకూరు మండల్ యూత్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్, ఉండేలా బాబురావు, మహేందర్, నరసింహా, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్న ఏనుగు జంగారెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మద్యం సేవించొద్దని భార్య మందలించడంతో... భర్త ఆత్మహత్య



**బాలానగర్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** మద్యం సేవించొద్దని భార్య మందలి ంచడంతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలానికి చెందిన వడ్డే సంతోష్ (23), భార్య శృతికి గత ఏడు నెలల క్రితం వివాహం జరిగింది. జీవనోపాధి నిమిత్తం వారు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో స్థిర పడ్డారు. సంతోష్ కొద్ది రోజులుగా మద్యాన్ని సేవిస్తున్నాడు. ఈ క్రమంలో తరచూ ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలైయ్యాయి. ఈ క్రమంలో శనివారం రాత్రి సంతోష్ మద్యం సేవించి ఇంటికి రాగా, దీంతో అతడి భార్య మద్యం తాగొద్దని గట్టిగా మందలించింది. దీంతో రాత్రంతా వారిద్దరికి వాగ్వాదం జరిగింది. మరుసటి ఉదయం తెల్లవారుజామున సంతోష్ ని నిద్రలేపుదామని గది తలుపులు తట్టగా, ఎలాంటి స్పందన లేకపోవడంతో ఇరుగుపొరుగువారు, పోలీసుల సహాయంతో తలుపులు బద్దలుకొట్టి వెళ్ళి చూడగా, సంతోష్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేల్లాడుతూ కనిపించాడు. భార్య శృతి ఇచ్చిన పిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

# నూతన పార్క్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి నిధి** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్.సీ.ఐ.కాలనీ నందు నూతనంగా నిర్మించిన పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు. దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా. రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,దూసరి మధు గౌడ్,పీ.వీ.రావు మరియు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ కళాశాలలో 24 గంటల హ్యాక్థాన్ పాల్గొన్న 45 జట్లు



**మేడ్చల్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**న్యూరాక్స్, హ్యాక్థాన్ 2025లో భాగంగా సిఎంఆర్ టెక్నికల్ కళాశాలకు చెందిన సిఎస్ఇ విభాగం, ఎఐ,ఎం, ఎల్ విద్యార్థులు కలిసి 24 గంటల పాటు హ్యాక్థాన్ ను ఆదివారం ఏపీజే అబ్దుల్ కలాం సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ యొక్క సదస్సును విశ్వశ్రీ టెక్నాలజీస్ వారు స్పాన్సర్ చేశారని సిఎంఆర్ కళాశాల సిబ్బంది తెలిపారు. విద్యా, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పరిష్కారాలను అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని కళాశాల చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి తెలిపారు. ఇందులో 45 జెట్లు 24 గంటల చివరి దశ హ్యాక్థాన్లో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ చామకూర గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ చామకూర అభినం రెడ్డి, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ ఏఎస్ రావు చింతలపూడి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతిని అందజేశారు.

# అందరికీ ఆదర్శంగా నిలిచిన కండక్టర్ జరుపుల తారసింగ్

## మహేశ్వరం ఆర్టిసి కండక్టర్ జరుపుల తారసింగ్ కు కృతజ్ఞతలు తెలిపిన మహిళా ప్రయాణికురాలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆర్ టి సి బస్సు అమంగల్ నుండి సంతోష్ నగర్ వెళ్తున్న బస్సు లో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికురాలు బ్యాగు మర్చిపోవడంతో బ్యాగులో 4000 రూపాయలు, ఫోన్ ఉండగా మహేశ్వరం డిపోలో విధులు నిర్వహిస్తున్న హర్షగుడ గ్రామానికి చెందిన ఆర్ టి సి కండక్టర్ జరుపుల తారసింగ్ ఆ మహిళా ప్రయాణికురాలిని ఫోన్ ద్వారా సంప్రదించి వారి వస్తువులను అందజేశారు. కండక్టర్ జరుపుల తారసింగ్ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఇలాంటి సమయాలలో ఆర్ టి సి విభాగంలో బాధ్యత రహితంగా విధులు నిర్వహిస్తున్న కండక్టర్ జరుపుల తారసింగ్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ భూముల కూల్చి వేతలపై మండిపడ్డ

## -కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం దేవేందర్ నగర్ సర్వే నంబర్ 307 స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థకు కేటాయించిన 329,342,307, ప్రభుత్వ భూముల కూల్చి వేతలపై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబ్జాదారులను ప్రోత్సహించింది గత ప్రభుత్వ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. గతంలో ఓ ఆర్ ఐ తో సహా ముగ్గురు వీఆర్ఏలు సస్పెండ్ అయిన సంగతి సస్పెండ్ అయిన ఆర్ ఐ సుమారు 70 కోట్ల వరకు లంచాలు తీసుకున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ స్పందించి సస్పెండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కబ్జాలపూర్ నియోజకవర్గం చేసింది టిఆర్ఎస్ పార్టీ నాయకులు,వారి అనుచరులు. నియోజకవర్గంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు మాయం అవ్వడానికి కారణం అప్పటి బిఆర్ఎస్ పార్టీ నాయకులే. పది సంవత్సరాలు అధికారంలో ఉండి అధికార దుర్వినియోగం చేసింది అధికారులను అడ్డుపెట్టుకొని భూ కబ్జా దారులను ప్రోత్సహించింది బిఆర్ఎస్ పార్టీ నాయకులే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుంది. మా ప్రభుత్వం పేదల పక్షాన సంక్షేమ పథకాల పైన అభివృద్ధి కార్యక్రమాల పైన పనిచేస్తుంది. భూ కబ్జా దారులను ప్రోత్సహించేది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదు కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్ర ఎవరిదైనా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మండిపడ్డారు. ప్రోత్సహిస్తున్నటువంటి వారిపైన కూడా క్రిమినల్ కేసులు పెట్టాలి. పేద ప్రజల నుండి కోట్లాది రూపాలు దండుకుంది బిఆర్ఎస్ పార్టీ పెద్ద నాయకులు వారి అనుచరులు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఇన్ని అక్రమ నిర్మాణాలు జరిగాయి అంటే వాటి వెనుక ఉన్న ఎంతటి వారినైనా సరే వదిలేది లేదని మండిపడ్డారు. పేద ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు.

# భారతదేశంలో నిశ్శబ్ద గుండె సంక్షోభం:

## యువకులు కూడా అకస్మాత్తుగా కుప్పకూలుతున్నారు




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**: భారతదేశం నిశ్శబ్ద గుండె సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. పెద్దవారిలో మాత్రమే కాదు, ఇరవై, ముప్పై, నలభై ఏళ్ల వయస్సులో ఉన్న యువతలోనూ అకస్మాత్తుగా గుండెపోటు మరణాలు వేగంగా పెరుగుతున్నాయి. నిత్యజీవిత అలవాట్లే దీనికి ప్రధాన కారణమవుతున్నాయివ్యాయామం లేకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, నిరంతర ఒత్తిడి, పొగాకు, మద్యపానం, తగినంత నిద్ర లేకపోవడం. గతంలో గుండె వ్యాధులు వృద్ధాప్యంతో సంబంధం కలిగినవిగా భావించేవారు. కానీ ఇప్పుడు హెచ్చరిక లేకుండానే గుండెపోటు దాడులు వస్తున్నాయి. ఆరోగ్యంగా కనిపించే యువకులు ఒక్కసారిగా కుప్పకూలుతున్నారు. ఆసుపత్రుల్లో చిన్న వయసు రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేట, సికింద్రాబాద్, హైదరాబాద్‌కు చెందిన కార్డియాలజిస్ట్ డా. పి. ప్రశాంత్ (ఎండి డిఎం కార్డియాలజీ) చెబుతూ: “ప్రతిరోజూ మా వద్ద గుండెపోటుతో వచ్చే రోగులలో యువకులే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇవి అన్నీ ముందే నివారించగలిగేవి. సమస్య ఆసుపత్రుల్లో లేదు, అది మన ఇళ్లలో, కార్యాలయాల్లో, రోజువారీ అలవాట్లలో ఉంది. చిన్న చిన్న తప్పులు సంవత్సరాలపాటు పునరావృతం అయితే పెద్ద విపత్తు అవుతుంది” అన్నారు. ఆఫీసు ఉద్యోగాలు, గంటల కొద్దీ స్క్రీన్ టైమ్ కారణంగా చాలామంది గంటల తరబడి కూర్చొని ఉంటున్నారు. ఇది ధూమపానం చేసినంత ప్రమాదకరం అని నిపుణులు చెబుతున్నారు. వేయించిన, కొవ్వు ఎక్కువగా ఉన్న, చక్కెర అధికంగా కలిగిన ఆహారం ఇప్పుడు సాధారణమైపోయింది. పనిభారం, ఆర్థిక ఆందోళనలు, డిజిటల్ అలసట కారణంగా ఒత్తిడి హార్మోన్లు ఎప్పుడూ పెరిగి ఉంటాయి. రాత్రిళ్లంతా మెలకువ కారణంగా నిద్ర నాణ్యత తగ్గిపోతోంది. పొగాకు, ముఖ్యంగా గుట్కా వంటి వాటి వినియోగం నిశ్శబ్దంగా ధమనులను దెబ్బతీస్తోంది. వీటికి తోడు రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, కాల ుష్యం కలిసినప్పుడు ప్రమాదం మరింత ఎక్కువవుతోంది. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, 40 ఏళ్ల లోపు ఉన్నవారిలో గుండెపోటుల ు పెరుగుతున్నాయి. కొందరు వ్యాయామం చేస్తున్నప్పుడే కుప్పకూలుతుంటే, మరికొందరు ఉద్యోగంలో లేదా ఇంట్లో ఉన్నప్పుడే బలహీనవ ుతున్నారు. ఏవైనా స్పష్టమైన లక్షణాలు లేకుండానే ఈ దాడులు వస్తున్నాయి. కుటుంబాలు,పాఠశాలలు, కార్యాలయాలు కలిసి ఆరోగ్య కరమైన వాతావరణం సృష్టిస్తే, ఈ సంక్షోభాన్ని తగ్గించవచ్చు అన్నారు. గుండె ఆరోగ్యం చికిత్సతోనే కాపాడబడదు. జీవనశైలి మార్పులు, అవగాహన, ముందస్తు పరీక్షలుఇవి తప్పనిసరి. ముఖ్యంగా యువతను కాపాడటానికి సమాజం మొత్తం కలిసికట్టుగా కృషి చేయాలి. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే: అకస్మాత్తుగా గుండెపోటులు రావడం అదృష్టం లేకపోవడం కాదు, మన నిర్లక్ష్యం. ప్రతి రోజు తీసుకునే చిన్న నిర్ణయాలే బలమైన గుండెకు పునాది.

# సెల్ఫీ సరదాతో కోహెడ జలపాతంలో ఇంటర్ విద్యార్థి గల్లంతు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** దసరా పండుగ సందర్భంగా కాలేజీలకు,పాఠశాలలకు ఆదివారం నుండి సెలవులు రావడం జరిగింది. ఈ క్రమంలో నగరంలోని బేగంపేట్ రసూల్ పురా తపస్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న 8 మంది విద్యార్థులు క్యామ సాయి తేజ,సాయిరాం, నందు, మహేష్, జయంత, విష్ణు సుర్నార్, కార్తీక్,సునీల్ అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ప్రక్కన ఉన్న కోహెడ జలపాతం వద్దకు ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో వెళ్లారు. అక్కడ స్నేహితులందరూ ఫోటోలు తీసుకుంటుండగా క్యామ సాయి తేజ(17) ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయాడు. తోటి విద్యార్థులు కాపాడేందుకు ప్రయత్నించిన వారి ప్రయత్నాలు ఫలించలేదు. అబ్దుల్లాపూర్మెట్ పోలీసు లు, అగ్నిమాపక సిబ్బంది, డిఆర్ఎఫ్ బృందం నీటి ప్రవాహంలో తప్పిపోయిన వ్యక్తి కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయినా కూడా తప్పిపోయిన విద్యార్థి ఆచూకీ లభించలేదు. కనెక్ట్ చేయడం విఫలమైంది ఎల్బీనగర్ జోన్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై అశోక్ రెడ్డి అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించినట్లుగా ఎస్సై మాధవరావు తెలిపారు. అప్పటివరకు తమతో ఉన్న తోటి మిత్రుడు తమ కళ్ళముందే వరద నీటిలో గల్లంత కావడంతో తోటి స్నేహితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఏసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో చెరువులు కుంటల వద్దకు విద్యార్థులు, యువకులు,చిన్నారులు, వెళ్లడం ప్రమాదంతో కూడుకున్నదని,భారీ వర్షాల నేపథ్యంలో నీటి ప్రవాహం పెరిగి జలపాతాలు,చెరువులు, కుంటలు నిండు కుండలుగా ఉంటాయని, ఒక విద్యార్థి జలపాతంలో అదృశ్యం కావడం బాధాకరమైన విషయమని, అతడి ఆచూకీ కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టామని వారు తెలిపారు.



# కరాటే తో ఆత్మరక్షణ ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

**- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**
**- శంకర్ పల్లిలో మొదటి దక్షిణ భారత కరాటే ఛాంపియన్‌షిప్**

**చేవెళ్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**కరాటేతో ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని మణి గార్డెన్స్‌లో మొదటి దక్షిణ భారత కరాటే ఛాంపియన్ షిప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, క్రమశిక్షణను అలవర్చుతాయని అన్నారు. ముఖ్యంగా కరాటే వంటి యుద్ధకళలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంచుతాయని తెలిపారు. కరాటేలో శిక్షణ పొందడం వల్ల ధ్యానం, యోగ, ప్రాణాయామం వంటి అంశాల్లో ప్రభావితమై సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని వివరించారు. కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారని,అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం వల్ల



వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు. శంకర్ పల్లి లో ఇలాంటి పోటీలు జరగడం గర్వకారణం అన్నారు. స్థానిక యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. దక్షిణ భారత దేశం నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు తమ కరాటే ప్రతిభను, క్రమశిక్షణను, క్రీడాస్ఫూర్తిని అద్భుతంగా ప్రదర్శించారు. విజేతలకు పతకాలు, అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, చేవెళ్ల యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాలయ అమావాస్యనాడు అన్నదానం ఎంతో విశిష్టమైంది.....



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** న్యూ బోయినపల్లి బాపూజీ నగర్ లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో మహలయ అమావాస్య సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం మహ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహ అన్నదాన కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతు దాతలు గజ్జల భారతమ్మ,హరికిషన్ రెడ్డి,మిఠాయి శ్రీనివాస్ రెడ్డిల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి సహకరించడం అభినందనీయమని ఆయన సంతోషం వ్యక్తం చేసారు. అదేవిధంగా పలువురు వారి కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం చేస్తున్న అన్నదానాలకు సహకరిస్తుండడం శుభప్రదం అని అన్నారు. అనంతరం జయానగర్ పోచమ్మ తల్లి ఆలయం,చిన్నతోకట్ట కట్ట మైసమ్మ ఆలయాలలో అమావాస్య అన్నదాన కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్‌రైట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,వ్యాపార వేత్త ప్రకాష్ భాటియా,ఆలయ కమిటీ సభ్యులు ప్రేం ముదిరాజ్,రామారావు,దుర్గయ్య,శ్రీకాంత్,నర్సింహ,మారుతి గౌడ్,క్రాంతి,సాయి,విఠల్ రావు,శ్రీనివాస్ గౌడ్,రాము,ఈనిష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరోబిక్స్ ఫిట్నెస్ ఛాంపియన్‌గా తిరుమలగిరి హెచ్ ఎన్ అకాడమీ.

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ నగరంలోని లక్డికాపూల్ లో కొద్దిరోజుల క్రితం తెలంగాణ స్పోర్ట్స్ ఏరోబిక్స్ అండ్ ఫిట్నెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 1వ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో తిరుమలగిరికి చెందిన హెచ్ ఎన్ జిమ్నా స్టిక్స్ అకాడమీ క్రీడాకారులు ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో ఎఎస్ రావు నగర్ కు చెందిన సెయింట్ థెరిసా హైస్కూల్,అరుణ్ కాలనీ ప్రొఫెసర్ జయశంకర్ ఇండోర్ స్టేడియం లాలాపేట్ టీంలు,తిరుమలగిరి అకాడమీతో కలిసి సంయుక్తంగా టీం ఛాంపియన్ షిప్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఆల్ ఇండియా స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎంజి దత్తాత్రేయ,తెలంగాణ స్పోర్ట్స్ ఏరోబిక్స్ ఫిట్నెస్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్,ప్రధాన కార్యదర్శి రాజాసింగ్ ట్రోఫీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఛాంపియన్ షిప్ సాధించిన క్రీడాకారులను ఆదివారం హెచ్ ఎన్ క్లబ్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో




ఎన్ విశ్వనాథ్ శ్రీమతి సువర్ణ,సదానంద్,కోచ్ లు హనుమాన్ నాయక్,సాంబశివ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బతుకమ్మ పండుగ

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దేవి రెడ్డి కమల సుధీర్ రెడ్డి గడ్డి అన్నారం డివిజన్ పరిధిలో గౌతమి నగర్ కాలనీ నందు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించినారు బతుకమ్మ పండుగ వేడుకలకు సందర్భంగా కాలనీవాసుల ఆహ్వానం పలికారు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా మహిళలు బతుకమ్మ ఆటలతో పాటలతో తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందం అన్నారు. రాష్ట్రం మొత్తం పండుగ వాతావరణంలో జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నామని మహిళలు తెలిపారు.

## మైసిగండి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించిన కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి

**- హర్ష గూడ మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి ని హర్ష గూడ మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్‌మ ర్యాదపూర్వకంగా కలిసి అనంతరం మైసిగండి మైసమ్మ అమ్మవారి చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలు పెట్టే పరిస్థితులు ప్రభుత్వ లేకపోవడం అందంగా ఉంద న్నారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటుప డిందని ఎన్నికలు పెట్టి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

## ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో బిజెపి నాయకులు తిరుపతి...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** ఓల్డ్ బొయినిపల్లి 119వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో జరిగన బతుకమ్మ పండుగ వేడుకలకు సందర్భంగా కాలనీవాసుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా చిన్నారులు,పెద్దలు తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందం కలిగించిందని అన్నారు. రాష్ట్రం మొత్తం పండుగ వాతావరణంలో జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను ఆ బతుకమ్మ ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. కాగా అకస్మాత్తుగా కురిసిన బారీ వర్షం వలన బతుకమ్మ ఆడుతున్న మహిళలు కొద్దిసేపు ఇబ్బంది పడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్,హర్జిత్ సింగ్,సాయి ముదిరాజ్,సాయి చరణ్,కాలనీవాసులు ఏగుర్ల మల్లేశ్,రాజు ముదిరాజ్,బాలరాజు,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయంలో అన్నదానం..

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ లో హస్మత్ పేట్ మెయిన్ రోడ్ లయన్స్ టౌన్ కాలనీలోని నల్ల పోచమ్మ దేవాలయంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు మహాలయ అమావాస్యనాడు అన్నదానం చేసిన ప్రతి ఒక్కరికి శుభం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య,నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్,శ్రీకాంత్,లీలా ప్రకాష్,మక్కల మహేష్,శ్యామ్,మోహన్ ,మణిరత్నం,రోబోట్ తదితరులుపాల్గొన్నారు.



## భర్తతో గొడవపడి చిన్నారితో ఇంటి నుండి వెళ్లిపోయిన భార్య



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** భర్త గొడవపడి భార్య ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కువార్ తెలిపిన వివరాల ప్రకారం వనస్థలిపురం ఆర్టీసీ కాలనీకి చెందిన గోనెల రవి,కళ్యాణి భార్యాభర్తలు, భార్యాభర్తల మధ్య గొడవ చోటు చేసుకోవడంతో గోనెల కళ్యాణి(22) ఈనెల18న తన భర్త గోనెల రవి పని నిమిత్తం బయటికి వెళ్లగానే తన రెండున్నర సంవత్సరాల కూతురుని తీసుకొని ఇంటి నుండి బయటకి వెళ్లి తిరిగి రాలేదు,బంధువుల ఇళ్లల్లో పరిచయస్తుల వద్ద ఇరుగుపొరుగు ఇళ్లలో ఆచూకీ తీసిన ఫలితం లేకపోవడంతో భర్త రవి ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ పర్యవేక్షణలో మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై గిరీష్ కుమార్ తెలిపారు.

గ్లోబల్ శాంతి అవార్డు గహిత ఏనుగు జంగారెడ్డి ని సన్మానించిన

## మంఖల్ గ్రామం 8 వ వార్డు అధ్యక్షుడు తిండిపల్లి గిరి



**మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు జంగారెడ్డి గ్లోబల్ శాంతి అవార్డు రావడంతోఏనుగు జంగారెడ్డిని మంఖల్ గ్రామం 8 వ వార్డు అధ్యక్షుడు తిండిపల్లి గిరి మర్యాద పూర్వంగాకలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ, మంఖల్ గ్రామం 8వ వార్డు అధ్యక్షుడు తిండిపల్లి గిరి బాకీ సాల్మన్ ఇందిరమ్మ కమిటి సభ్యులు,కప్పల రాజు, తుక్కుగూడ మున్సిపాలిటీ సెల్ అధ్యక్షుడు , బాకీ ప్రకాష్, కప్పల కరుణాకర్, అక్కంగారి గిరి, కప్పల దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ దేవాలయంలో మహా అన్నదానం.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి)** మహాలయ అమావాస్య పురస్కరించుకొని బోయినపల్లి చిన్నతోకట్ట కట్టమైసమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పూజల అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమావాస్యనాడు చేసిన అన్నదానం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని,అదేవిధంగా ఎంతో పుణ్యం దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా అమావాస్యనాడు అన్నదానాలు చేసే దాతలకు ఎంతో పుణ్యం దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముప్పిడి మధుకర్,శరత్,అరుణ్ యాదవ్,శ్రీనివాస్,జాజుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నానగర్ లో పర్యటించిన కార్పొరేటర్ సామల హేమ.



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)** అన్నానగర్ ప్రాంతంలో కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ పర్యటించి తాజా పరిస్థితులు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి చిన్న నాలా గోడ కూలి ంది. ఈ విషయం తెలుసుకున్న కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి చిన్న నాలా గోడను నిర్మాణం చేపట్టాలని సూచించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపార ు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లక్ష్మి,రూపేష్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోఎక్స్ పోకు రావాలని కెఎల్ఆర్ కు ఆహ్వానం పలికిన

### - మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీతో భేటీ
### - బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
### - మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియా గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటో ట్రేడ్ ఎక్స్ పోకు ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు. తుక్కుగూడ కార్యాలయంలో హైదరాబాద్ ఫోటో ఎక్స్ పో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను కేఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో వీడియా గ్రాఫర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు. ఈనెల 19,20,21 తేదీల్లో నార్సింగి ఓం కన్వెన్షన్ జరిగే వర్క్ షాపులో ఫోటోగ్రఫిలో వచ్చే ఆధునాతన మార్పులను వివరిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అంతకు ముందు. బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో ఈనెల 22 నుంచి 27వరకు జరిగే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు కిచ్చెన్నగారికి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## హెచ్-1బి వీసా ఫీజు పెంపు మధ్యతరగతి విద్యార్థులకు భారం



### - బిజెపి నేత మల్గారి డా. వైభవ్ రెడ్డి

**చేవెళ్ల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** అమెరికా ప్రభుత్వం తాజాగా ప్రకటించిన హెచ్-1బి వీసా కొత్త దరఖాస్తు ఫీజు భారీ పెంపుపై చేవెళ్ల భారతీయ జనతా పార్టీ యువనేత డా. మల్గారి వైభవ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ నిర్ణయం మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు, ఐటీ నిపుణులు, ఇంజనీర్లు, వైద్యులు వంటి ప్రతిభావంతుల యువతకు పెద్ద ఆర్థిక భారంగా మారుతుందన్నారు. అమెరికాలో ఉన్నత విద్య, ఉపాధి కోసం వెళ్ళాలనుకునే ప్రతిభావంతులు వెనకడుగు వేయవలసి వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన చెందారు. ఈ నిర్ణయం ప్రతిభ వలస (టాలెంట్ డ్రెయిన్) ను ప్రోత్సహిస్తూ ఇతర దేశాలకు వలస వెళ్లే అవకాశాలను పెంచుతుందని, భారత్%-%అమెరికా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## దేశ ప్రధాని మోడీ ఫ్లెక్సీని చింపి వెయ్యడం దారుణం

### - బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నాయకుల ఫిర్యాదు చేసిన
### - బడంగ్ పేట బీజేపీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి






**మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద, దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు అవమానకరంగా చింపివేయడం జరిగింది. ఈ ఘోర చర్యపై బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు అందజేశారు. సీసీ కెమెరాల రికార్డులను పరిశీలించి నిందితులను గుర్తించి, చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన ప్రజల భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉందని నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కొంతం ప్రకాష్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, మంగపతి నాయక్, కిరణ్ రాజ్, పవన్ పటేల్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎన్ రెడ్డి కాలనీలో శుభ్రతా చర్యలు చేపట్టిన మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని సిఎన్ రెడ్డి కాలనీ ప్రధాన రహదారిలో గత కొన్నేళ్లుగా రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చెత్తను వేయడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం కనిపించక, పరిసరాలు దుర్వాసనతో, మలినాలతో నిండి ఉండే పరిస్థితి ఏర్పడడంతో ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు అదే కాలనీలో పాల్గొన్నారు. ఈ సమస్యను పరిశీలించిన ఆయన, చెత్త వేయకుండా నిరోధించేందుకు ఈరోజు శ్రీరాములు తన సొంత ఖర్చులతో గ్రీన్ మ్యాట్లు గల ప్రహరీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు శ్రీరాములు గారు చేపట్టిన ఈ వినూత్న చర్యకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ, మున్సిపల్ అధికారులు కూడా ఈ చర్యను పరిశీలించి, అదే రోడ్డులో మిగిలిన ప్రాంతాల్లోనూ శుభ్రతా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.



# మైనార్టీలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా

**- మైనార్టీల సంక్షేమం కోసం రెండు కొత్త పథకాలు**

**- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా**



**చేవెళ్ల సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి, ఆర్థిక భరోసాకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో ముందడుగు వేసిందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన', 'రేవంతన్న కా సహారా (పేదలకు రేవంతన్న సాయం)' అనే పథకాలను ఎస్సీ మైనార్టీ శాఖా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్ ప్రారంభించారని తెలిపారు. ఈ యొక్క పథకాలను అర్హులైన మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు, వితంతువులు, అనాధ మహిళలకు రూ. 50000/-( యాభై వేల రూపాయల) ఆర్థిక సహాయం. రేవంత్ అన్న కా సహారా కింద ఫకీర్, దూదేకుల, వంటి వెనుకబడిన వర్గాలకు రూ. 100000/-(లక్ష రూపాయలు)గ్రాండ్ తో మోపేడ్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 6 వరకు tgobmms.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, ఫుడ్ సెక్యూరిటీ కార్డు ,పాన్ కార్డు, ఫోటో, ఇన్కమ్ సర్టిఫికెట్ /ఆప్షనల్, విడాకుల సర్టిఫికెట్ డెత్ సర్టిఫికెట్ కావాలని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని జీవో నెంబర్ 99ను వెంటనే సవరించాలి

**-విద్యా ఉద్యోగాల్లో మాల సామాజిక వర్గానికి 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలి**

**- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డిని కలిసిన**

**- రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకుల డాక్టర్ మందల భాస్కర్ బేర బాలకిషన్**





**మహేశ్వరం, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల మంది కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాల జాతిని పూర్తిగా అణిచివేయాలనే కక్షతో ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99 ప్రవేశపెట్టి ఎస్సీలోని 59 కులాలు ఉండగా 58 కులాలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని గ్రూప్ త్రీ లో ఉన్న మాల మాల ఉపకులాలకు విద్యా ఉద్యోగాల్లో రోస్టర్ పాయింట్ 22 సృష్టించి విద్యార్థులకు ఉన్నత చదువులు చదవకుండా ఉద్యోగలు రాకుండా ఉన్న ఉద్యోగాల్లో ఉన్నవారు ఉన్న ఉద్యోగాల్లో ఉన్నవారికి ప్రమోషన్లు రాకుండా తమకు ఆన్యాయం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలలోని 58 కులాలకు జరిగిన అన్యాయంపై ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99 ను వెంటనే సవరించాలని మాలలకు విద్యా ఉద్యోగాల్లో 20 లోపు రెండు రోస్టర్ పాయింట్ల కేటాయించాలని 58 కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పార్టీలకు అన్ని పక్ష నాయకులకు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న) గార్ల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి గ్రేటర్ హైదరాబాద్ గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని శాసనసభ లో చర్చించి న్యాయం చేయాలని ఎస్సీల వర్గీకరణ చట్టాన్ని వెంటనే సవరించాలని.. గ్రూప్ త్రీ లో ఉన్న మాలలకు అదనంగా రెండు శాతం రిజర్వేషన్ పెంచాలని విద్యా ఉద్యోగాల్లో 20 లోపు రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల సంఘాల జేఏసీ నాయకులు కనివేట నర్సింగ్ రావు, మాస శేఖర్, నాలుకల నర్సింగరావు, రెడ్డి మల్ల పెద్ద కృష్ణ, జంగ్లీ కిషన్, సంతోష్,కిషోర్,కొప్పుల అర్జున్ పాల్గొన్నారు. తనను కలిసిన మాల సంఘాల జేఏసీ ప్రతినిధులతో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తమ టిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఎస్సీలలోని 59 కులాలకు న్యాయం జరిగే విధంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేసినారని ఎస్సీలలోని అందరి అభివృద్ధి కోసం బి ఆర్ఎస్ ప్రభుత్వము పనిచేసినమని మాల సంఘాల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వర్గీకరణ చట్టాన్నికి సవరణలు తీసుకొని వస్తే అసెంబ్లీలతో పార్టీ మద్దతునిస్తుందని ఇలాంటి జటిలమైన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం అందరితో చర్చించి న్యాయ నిపుణుల తో మాట్లాడి ఉండి ఉంటే ఈ సమస్య ఉత్పన్నం కాకపోయి ఉండేదని సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# వాడవాడలా ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ





**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వాడవాడలా ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మతో అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో తొమ్మిది రోజుల పండుగకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మహిళలు కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయ దుస్తులతో తీరొక్క పువ్వులతో బతుకమ్మని పేర్చి ఆలయాలు, ప్రధాన కూడళ్ల సమీపంలో ఒకచోట బతుకమ్మలను ఏర్పాటు చేసి చుట్టా తిరుగుతూ పాటలు పాడారు. అనంతరం సమీప చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు. రాక్ టౌన్ కాలనీ రెసిడెన్సీ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ లో బతుకమ్మ వెడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కాలనీ మహిళలు బతుకమ్మలతో తరలి వచ్చి ఆటపాటలతో వేడుకలు జరుపుతున్నారు. అదేవిధంగా స్థానిక ఏసీఈ రత్న పర్ల్ అపార్ట్మెంట్ మహిళలు బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

## పుష్పాల పుష్పనీల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక సంబరాలు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని పుష్పాల పుష్పనీల అన్నారు. ఆదివారం సిద్దిపేట నియోజకవర్గం, నర్మెట్ట గ్రామం మున్నూరు కాపు సంఘంలో పుష్పాల పుష్పనీల ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పుష్పాల పుష్పనీల మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పాట నాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం పద్మ, ఖాతా లక్ష్మీ, పుష్పాల రజిత, ఆకుల భారతి, పత్యం రాణి,పుష్పాల స్వరూప, రామ రెడ్డి, గండ్లా పద్మ, అశ్విని, అన్నపూర్ణ, జ్యోతి, మన్నెవ్వ,రేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ మహోత్సవం

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణం సాంస్కృతిక వేదికగా మారిందని తెలంగాణ సాంప్రదాయం, ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఘనంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తన సొంత నిధులతో ఈ మహోత్సవానికి అద్భుతమైన ఏర్పాట్లు చేసి ఆడపడుచుల పండుగను మరింత వైభవోపేతం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పరిసర కాలనీల నుండి పెద్ద ఎత్తున మహిళలు, యువతులు తరలివచ్చి సంప్రదాయ బతుకమ్మ ఆటపాటలతో వేడుకను అలరించారు. బతుకమ్మ చుట్టూ పల్లెపాటలు, నృత్య విన్యాసాలు వేదికను మరింత రంజింపజేశాయి. పల్లెల పాటలతో, పూల పరిమళాలతో పెద్ద చెరువు తీరాలు సాంస్కృతిక వేడుకలతో కిక్కిరిసిపోయాయని ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి బతుకమ్మ శుభం చేకూర్చుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సి ఐ మహేష్ గౌడ్, ఎస్ ఐ గిరీష్ కుమార్ వివిధ కాలనీల మహిళలు పాల్గొన్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దేప సురేఖ



**మహేశ్వరం, సెప్టెంబర్ 21 ,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం అల్కాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి అధ్వర్యం లో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలల్లో మాజీ కార్పోరేటర్ దేపసురేఖ పాల్గొన్నారు. మహేశ్వరం నియోజక వర్గం, ఆర్ కె పురం డివిజన్ పరిధిలోని అల్కాపురి కాలనీ లో అల్కాపురి పార్కు నందు అల్కాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలను నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం ఆర్ కె డివిజన్ మాజీ కార్పోరేటర్,( జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్) దేప సురేఖ భాస్కర్ రెడ్డి కాలనీలోని మహిళలు పాల్గొన్నారు.

## తాండూరులో మహిళా దారుణ హత్య

**- మేనల్లుడే హంతకుడు.!**



**తాండూరు సెప్టెంబర్ 21ప్రజా జ్యోతి :** – వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఓ మహిళా దారుణ హత్యకు గురైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు పట్టణ పోలీసులు తెలిపిన వివరల ప్రకారం తాండూరు పట్టణం వాల్మీకీనగర్ ప్రాంతానికి చెందిన పిచ్చకుంట్ల పద్మమ్మ (50) మహిళాను స్వంత బంధువే ఆమె పాలిట యముడయ్యాడు స్థానికంగా పందుల పెంపకంతో జీవనోపాధి పొందు తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఆదివారం రోజు మృతు రాలు పిచ్చకుంట్ల పద్మమ్మ తాండూరు పట్టణంలోని (మల్లప్ప మడిగ)చించోలి చౌరస్తా వద్ద రోడ్డు పక్కన పంది మాంసం విక్రయించేందుకు వచ్చిందని వివరించారు. పంది మాంసం విక్రయిస్తున్న పద్మమ్మ ను గమనించిన ఓ వ్యక్తి పద్మమ్మ వద్దకు వచ్చి అక్కడే ఉన్న కత్తితో ఆమెపై దాడి చేసి పరారయ్యాడు. దీంతో రక్తపు మడుగులో కొన ఊపిరిలో ఉన్న పద్మమ్మను స్థానికులు ఓ ఆటోలో పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని చెప్పారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు పద్మమ్మ హత్యకు గల కారణాలపై అరా తీశారు. హత్యకు పాల్పడిన వ్యక్తి అదే వర్గానికి చెందిన వెంకటేష్ గా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భక్తులకు ఇబ్బంది కలగకుండా తాత్కాలికంగా మరమ్మతులు చేయిస్తున్న

**- ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్**

**- పిట్టల శ్రీశైలం ముదిరాజ్ ఉప్పునూతల యాదయ్య**




**మహేశ్వరం, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల జన్నాయిగూడ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే దారిలో నిన్న మొన్న కురిసిన వానకు రోడ్డు పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి అమావాస్య పల్లకి సేవ కార్యక్రమం ఉన్నందున దాదాపు 1500 నుంచి 2000 మంది భక్తులు హాజరవుతారు కావున భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకు ండా తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ తో, ఏఈ తో మాట్లాడి రోడ్డుపైన ఎక్కడ వాటర్ నిలవకుండా మట్టి పోయించి చదును చేయించడం జరిగింది. అడగగానే వెంటనే స్పందించి సిబ్బందిని పంపించి రోడ్డు మరమ్మత్తును చేయించినందుకు కమిషనర్ కి ,ఏఈ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్, పిట్టల శ్రీశైలం ముదిరాజ్,ఉప్పునూతల యాదయ్య, రాజు, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డువిస్తరణ భాగంగా డబ్బాలను తొలగింపు

**బషీరాబాద్ సెప్టెంబర్ 21ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో సేవాలాల్ విగ్రహం నుండి పాత పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న రేకులు డబ్బాలను తొలగించడంజరిగింది బషీరాబాద్ టు కరణ్ కోట్ 30 కోట్ల నిధులుతోడబుల్ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి ఇట్టి రోడ్డు పనులు సేవాలాల్ విగ్రహం నుండి పోచమ్మ గుడివరకు సిసి రోడ్డు పనులకు మార్గమధ్యంలో, పశువుల దవఖాన, టెలిఫోన్ భవనం ముందు, హిటాచితో మట్టిని తొలగించే పనులు ప్రారంభించారు. సేవాలాల్ విగ్రహం నుండి పాత పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు వెడల్పుకు ఇరువైపులా ఉన్న రేకులడబ్బాలను ఆదివారంరోజు డాబ్బల యజమానులు కొలతలు చూసుకొని వాటిని తొలగించడం జరిగింది. వర్షాకాలం ఉన్నది కాబట్టి ఆ మట్టి తీసిన ప్రాంతంలో వాహనాలు నిత్యం తిరిగే ప్రజలు తిరగాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి ఇట్టి పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని స్థానికులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కోరుతున్నారు.







# ప్రతి రైతు పొలానికి వచ్చే కొత్త వ్యవసాయ డ్రోన్



**యాలాల్ సెప్టెంబర్ 20ప్రజా జ్యోతి** యాలాల్ మండల పరిధిలోని బెన్నూరు గ్రామంలో డ్రోన్ ద్వారా వరి పొలానికి మందు పిచికారి విధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా బెన్నూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి అనే రైతు సుమారుగా నాలుగున్నర లక్షల రూపాయలు వెచ్చించి డ్రోన్ ను కొనుగోలు చేయడం జరిగింది అని తెలిపారు దీంతో వరి పత్తి కంది మినుము పెసర మొక్కజొన్న వంటి పంటలు కూడా మందును పిచికారి చేయవచ్చని తెలిపారు ఒక్కరోజు సుమారుగా 30 ఎకరాల నుండి 40 ఎకరాల వరకు డ్రోన్ ద్వారా మందు పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు పంటకు పూర్తిస్థాయిలో మందు పిచికారి చేసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు,తక్కువ సమయంలో పెద్ద ప్రాంతంలో మందు పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు మనుషులు చేసే పని రోజులు పడితే అది గంటల్లోనే పూర్తి చేస్తుందని అన్నారు ఇప్పటివరకు 200 ఎకరాలకు పైగా పంటలకు మందుల పిచికారిని చేయడం జరిగిందని అన్నారు డోను వినియోగించడానికి మూడు రోజులు ట్రైనింగ్ తీసుకోవడం జరిగిందని తెలిపారు వ్యవసాయ రంగంలో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి పంటలో ఉత్పత్తిని పెంచుకోవచ్చు అని అన్నారు




# కూల్చిన దర్గాను యధా స్థానంలో ఏర్పాటు చేయాలి

**- పెద్ద ఎత్తున మైనారిటీల ర్యాలీ, ధర్నా**

**- పెద్ద ఎత్తున మొహరించిన పోలీసులు**

**- ధర్నా నిర్వహిస్తున్న మైనార్టీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలింపు**



**కొడంగల్ సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ పట్టణంలోని కోస్గి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దర్గా, స్మశాన వాటికలను తొలగించడంతో మైనారిటీల మనోభావాలను దెబ్బతీశారని మైనార్టీ నాయకులు ఎస్ఎం. గౌసన్, షాకీర్ లు అన్నారు, ఆదివారం కోడంగల్ లోని వినాయక చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున మైనారిటీలు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలతో ధర్నా నిర్వహించారు, మైనార్టీల ర్యాలీ, ధర్నాతో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మైనార్టీలు వ్యతిరేకం కాదని దర్గాతో పాటు స్మశానవాటికలను తొలగించడం సరైంది కాదన్నారు, తొలగించిన దర్గాను, యధా స్థానంలో ఉండే విధంగా చూడాలన్నారు, ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం ఆలోచించి యధా స్థానంలో దర్గాను, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అనంతరం పోలీసులు మైనార్టీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

